క్లుప్తంగా

వంద పడకల ఆస్పత్రి ప్లీజ్!

- సెకండరీ హెల్త్ కమిషనర్‌ను కోరిన జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



హెల్త్ కమిషనర్‌తో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని 30 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రి స్థాయికి పెంచాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు రాష్ట్ర సంచాలకులు, సెకండరీ హెల్త్ కమిషనర్ వెంకటేశ్వర్లును కోరారు. మంగళవారం తాడేపల్లిలో ఆయన్ను మర్యాదపూర్వకంగా జెడ్పీ చైర్మన్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆస్పత్రి స్థాయి పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించి కమిషనర్ దీనిపై చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జెడ్పీ చైర్మన్ తెలిపారు.

పీహెచ్‌సీలో ఆశాడే



ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

బైరెడ్డిపల్లి: ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకోవడం వలన పలు సంక్షేమ పథకాల లబ్ధి పొందవచ్చని గ్రామాల్లో ఆశావర్కర్లు గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి విజయ్‌చంద్ర ఆదేశించారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఆశాడే నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ, మాతా–శిశు మరణాలను నియంత్రించే దిశగా దిశగా దృష్టి సారించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని వారు ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకోవడం ఎంతో ఉపయోగమన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న లక్ష్మీపతి

సోమల: మండలంలోని కందూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు మండల యూటీఎస్ అధ్యక్షుడు పగడాల లక్ష్మీపతి రూ.10 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయనను పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయుడు షకీల్ అభినందించారు.

18 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

వి.కోట: స్థానిక శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. 18న ఉదయం ఆదివారం అంకురార్పణ, ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం సేవ, 19న ఉదయం స్వామి వారి ఉత్సవం, రాత్రి సింహ వాహన సేవ, 20న హనుమంత వాహనసేవ, 21న శేష వాహనం, 22న కాశీయాత్ర, సాయంత్రం కళ్యాణోత్సవం, 23న రాత్రి గజవాహనసేవ, 24న, రథోత్సవం, దూళి ఉత్సవం నిర్వహిస్తారు. అలాగే 27వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను తెలియజేశారు. బ్రహ్మోత్సవాల కోసం ఇప్పటికే ఆలయం వద్ద ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీడీఓలు బాధ్యతల స్వీకరణ



వరప్రసాద్

సోమల: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వరప్రసాద్ మంగళవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ కడప జిల్లా పెనగలూరు మండలం నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర, కందూరు సర్పంచ్ మసూద్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేపల్లె ఎంపీడీఓగా వెంకటేశు



వెంకటేశు

చౌడేపల్లె: ఎంపీడీఓగా డాక్టర్ సీ.వెంకటేశు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నుంచి ఆయన బదిలీపై ఇక్కడికొచ్చారు. ఇక్కడ పని చేస్తున్న సుధాకర్ నెల్లూరు జిల్లా సైదాపేటకు బదిలీ అయ్యారు. మండలాభివృద్ధికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ పెన్షన్ల ఘనత వైఎస్సార్‌సీపీదే



పుంగనూరు: పెన్షన్లు పంపిణీ చేస్తున్న భాస్కర్‌రెడ్డి, నాగరాజారెడ్డి



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న నాగభూషణం రెడ్డి

పుంగనూరు: కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి మండలంలోని 82 మందికి నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, ఎలాంటి వివక్ష లేకుండా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ఫలాలను ప్రభుత్వం పేదలకు ఇస్తోందన్నారు. ప్రతి సచివాలయంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలను, లబ్ధిదారుల వివరాలను డిజిటల్ బోర్డులలో ఏర్పాటు చేశామన్నారు. చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలతో ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పథకాలు కొనసాగుతాయని ప్రజలు గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొత్తపల్లె చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, బాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

సోమల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని స్థానిక ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి అన్నారు. మంగళవారం పాదలగుంటపల్లెలో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, వార్డు సభ్యుడు ఉప్పరోళ్ల మణి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలత పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ సాయం



రెడ్డిపల్లెలో నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



రామకుప్పం: కృష్ణరాజపురంలో ఆర్థికసాయం అందజేస్తున్న చంద్రమోహన్ రెడ్డి

శాంతిపురం: మండలంలోని వేర్వేరు గ్రామాల్లో మంగళవారం మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు ఎమ్మెల్సీ భరత్ తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. రేగడదిన్నేపల్లె పంచాయతీలోని నల్లపరెడ్డియూరుకు చెందిన జి. శ్రీనివాసులు(76), కొలమడుగు పంచాయతీలోని అమ్మవారిపేటలో రామక్క(63), రెడ్లపల్లెలో పాపన్న(75) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున ఎమ్మెల్సీ ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక సర్పంచులు గోపాల్, మంజునాథ్, నాయకులు శ్రీనివాసులు, చంద్రారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

కృష్ణరాజపురంలో..

రామకుప్పం: మండలంలోని మణీంద్రం పంచాయతీ కృష్ణరాజపురానికి చెందిన సుబ్బారావు(38)సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ స్థానిక వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చంద్రమోహన్ రెడ్డి ద్వారా మృతుని కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గంగయ్య,శివప్రకాష్, సుబ్బారెడ్డి,గోపి పాల్గొన్నారు.

7న ఆత్మీయ సమావేశం

పెద్దపంజాణి: మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో 7వ తేది బుధవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.7న ఉదయం 10 గంటలకు శంకర్రాయలపేట, 11 గంటలకు శివాడి, 12 గంటలకు నిడిగుంట, మధ్యాహ్నం ఒంటిగంటకు ముదరంపల్లె, 2గంటలకు బొమ్మరాజుపల్లె, 3గంటలకు అమ్మరాజుపల్లెలో సమావేశాలు నిర్వహించనున్నటుట వివరించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గుడుపల్లె: గుడివంక శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయ నూతన పాలక వర్గం ఏర్పాటు నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ చలపతి తెలిపారు. మొత్తం ఏడుగురు సభ్యులను ఎన్నుకుంటారని, బుధవారం నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులపై ఎలాంటి పోలీస్ కేసులు ఉండరాదన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పలమనేరు దేవదాయశాఖ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

ఆర్టీసీ లక్కీడిప్ విజేతలు వీరే

పలమనేరు: ఆర్టీసీ లక్కీడిప్ విజేతలను పలమనేరు డిపో మేనేజర్ స్వామి మంగళవారం ప్రకటించారు. ప్రయాణికులను ఆకర్షించేందుకు ఆర్టీసీ ఈ కార్యక్రమం ప్రతి నెలా నిర్వహిస్తుండటం విదితమే. పలమనేరు–చౌడేపల్లె మార్గం ఆర్టీసీ సర్వీసుల్లో గిఫ్ట్ బాక్సుల నుంచి ప్రయాణికుల టిక్కెట్లను సేకరించిన డిప్ తీశారు. ఇందులో సుహాసిని, శంకర్‌రెడ్డి, జమ్రుద్దీన్ విజేతలు నిలిచారు. వీరికి స్థానిక డిపో వద్ద త్వరలో బహుమతులను అందజేయనున్నట్లు డీఎం తెలిపారు.

జాతీయస్థాయి కవితల పోటీ

పలమనేరు: రానున్న మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకుని జాతీయస్థాయి కవితల పోటీలను నిర్వహించనున్నామని స్థానిక తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగుభాష, సంస్కృతికి సంబంధించి 25 పంక్తులకు మించకుండా కవితలు, గేయాలు, పద్యాలను రాసి ఈనెల 15వ తేదీ లోపు తులసీనాథం నాయుడు, కళామందిరం, గంగవరం అనే చిరునామాకు పోస్టల్‌లో మాత్రమే పంపాలన్నారు. ఉత్తమమైనవి 40 ఎంపిక చేసి, రాసిన వారిని సన్మానించనున్నట్లు తెలియజేశారు.

మైలేరు..యువత జోరు



మండలంలోని లక్కనపల్లె సచివాలయ పరిధిలోని రామనపల్లెలో మంగళవారం వైభవంగా మైలేరు పండుగ నిర్వహించారు. ఉదయం బాటగంగమ్మ ఆలయం వద్ద పశువులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన పశువులను పరుగుపందెంలో వదిలిపెట్టారు. యువకులు ఉత్సాహంగా మైలేరు పండుగలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. - బైరెడ్డిపల్లె

ఓటర్ల చైతన్యంపై అవగాహన ర్యాలీ



కల్లూరులో ఓటర్ల చైతన్యంపై నిర్వహిస్తున్న ర్యాలీ



పెద్దపంజాణి : నాగిరెడ్డిపల్లెలో



పలమనేరు: మొసలిమడుగులో..

పులిచెర్ల(కల్లూరు): ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వేయడం మన హక్కు అని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. కల్లూరులో మంగళవారం ఓటర్ల చైతన్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఏపీఎం మధుసూదన్, సర్పంచ్ షకూర్, ఎంపీటీసీ రెడ్డి అహమ్మద్, షౌకత్‌అలీ, పంచాయతీ ఈఓ యుగంధర్, వెలుగు సీసీ వాహిద్ బాషా, సచివాలయ సిబ్బంది, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

పెద్దపంజాణి: ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలని సీసీలు కోరారు. మండలంలోని పెద్దకాపల్లె, నాగిరెడ్డిపల్లె, బట్టందొడ్డి, పంజాణి, బొమ్మరాజుపల్లెలో మంగళవారం సీసీలు వసంత, హేమలత, శ్రీనివాసులు, సుగుణ ఎస్‌హెచ్‌జీ గ్రూపు మహిళలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. మంచి నాయకత్వం కోసం ఓటు వేయడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో పలువురు సంఘమిత్రలు పాల్గొన్నారు.

మొసలిమడుగులో..

పలమనేరు: మండలంలోని మొసలిమడుగు గ్రామంలో మంగళవారం ఓటుహక్కుపై స్వయం సహాయక సంఘాల గ్రూపు మహిళలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెలుగు సీసీ విజయకుమారి మాట్లాడుతూ, ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అది బాధ్యతగా భావించాలన్నారు. ఓటుతోనే సరైన నాయకులను ఎన్నుకోగలమన్నారు. కార్యక్రమంలో గ్రూపు లీడర్లు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు బాబురెడ్డి, జెడ్పీటీసీ నితిన్ రెడ్డి

- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేద్దాం
- టీడీపీని ఎండగడదాం

రామకుప్పం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పంలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా బృందం కృషి చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మిట్టపల్లె సమీపంలో మంగళవారం వైఎస్సార్ సీపీ మండల సోషల్ మీడియా, యువజన విభాగం నేతలకు సమావేశం నిర్వహించారు. బాబురెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, పార్టీకతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అలాగే కుప్పంలోనూ చేసిన అభివృద్ధిని చాటిచెప్పాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి మాట్లాడుతూ, గత ఎన్నికల్లో టీడీపీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన తీరును సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలన్నారు. యువజన విభాగం ఆధ్వర్యంలో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి యువతను ఎన్నికల్లో భాగస్వాములు చేస్తామన్నారు. కుప్పంలో వైఎస్సార్ సీపీ గెలుపు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ దాము, కుప్పం నియోజక వర్గ కన్వీనర్ రజనీకాంత్, జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు అశ్వత్ బాబు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెంగారెడ్డి, పార్టీ మండల కో–కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ ఆరేళ్ల జయప్ప, బందార్లపల్లె సర్పంచ్ రాజ్‌గోపాల్, మండల యువజన విభాగం అధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి సంక్షేమ పథకాలు: ఎంపీపీ



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

పెద్దపంజాణి: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎంపీపీ ఎన్. రెడ్డెప్ప అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని, అలాగే పలమనేరు నియోజకవర్గంలో పార్టీని ఆశీర్వదించాలని కోరారు. తహసీల్దార్ నాగేంద్ర మాట్లాడుతూ, ఇటీవల భూ పంపిణీ కార్యక్రమంలో 16 మంది పేదలకు 17.32 ఎకరాల భూమిని పంపిణీ చేశామన్నారు. అలాగే 53 మంది ఇళ్లపట్టాలను వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించినట్లు చెప్పారు. వ్యవసాయాధికారి రఖీబా మాట్లాడుతూ, మండలంలోని రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఫిబ్రవరి 15వ తేది లోపు ఈ–క్రాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నందకుమార్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, వైద్యాధికారి నందిని, సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, ఏపీఓ చిన్న రెడ్డెమ్మ ,ఎంఈఓ గోపాల్ రెడ్డి తదితరులు తమ శాఖల ప్రగతిని వివరించారు. అలాగే, ఇటీవల ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పోటీల్లో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు విశాఖపట్నానికి వెళ్తున్న క్రికెట్, వాలీబాల్ జట్లను అభినందించారు. అక్కడ కూడా క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు జీడీ బాబు, ఆంజమ్మ, సింగిల్‌విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి



పెద్దపంజాణి: రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

సోమల: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర తెలిపారు. మంగళవారం దిడ్డివారిపల్లె సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వైద్యాధికారులు 386 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ప్రజాప్రతినిధులు ఆరోగ్యశ్రీ నూతన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ రాజేశ్వరి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, దివ్య భారతి, వైద్యాధికారులు సోమేశ్వరరెడ్డి, భార్గవి, ప్రదీప్ కుమార్ రెడ్డి, సీహెచ్‌ఓ అమరనాథ్, ఎంఎల్‌హెచ్‌పీలు రోజా, రేణుక, ఏఎన్‌ఎంలు గీత, మదనిక, మాజీ సర్పంచ్ శ్రీరాములు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లెలో 206 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం సర్పంచ్ కుమారమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరం నిర్వహించారు. శిబిరంలో 206 మందిని వైద్యాధికారులు గ్రీష్మాబిందు, రాహుల్, మౌనిక పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 46 మందిని కళ్లద్దాల కోసం, ఇద్దరిని ఆరోగ్యశ్రీ కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ రహీం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారుడు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, ఎంపీటీసీ సునంద, పార్టీ నాయకులు కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామక్రిష్ణ, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బైజూస్ ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్ట్



ఆన్‌లైన్ పరీక్షను రాస్తున్న విద్యార్థినులు

పలమనేరు: బైజూస్ టాబ్స్ ఆధారిత ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్ట్‌ను పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో రెండు స్కూళ్లను మాత్రమే ఎంపిక చేశారు. వీటిలో ఈ బాలికల ఉన్నత పాఠశాల ఒకటి. దీంతో ఇక్కడ 136 విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌పై ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షను జిల్లా నోడల్ అధికారి సుధాకర్, స్థానిక ఎంఈఓలు బాలసుందరం, లీలారాణి, హెచ్‌ఎం లత పర్యవేక్షించారు.

వైద్య విద్యలో పీఈఎస్ ఉత్తమ ఫలితాలు



ధార్మిక శ్రేష్ట | శ్రీదీప్తి | లక్ష్మీబాలాజి | శ్రీవాణి

గుడుపల్లె: డాక్టర్ వైఎస్సార్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సంవత్సరం వైద్యవిద్య పరీక్ష ఫలితాలలో పీఈఎస్ మెడికల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ హెచ్‌ఆర్ క్రిష్ణారావు తెలిపారు. కళాశాలలో 150 మంది వైద్య విద్యార్థులకు గాను 143 మంది విద్యార్థులు పాసయ్యారు. వీరిలో 15 మంది డిస్టింక్షన్లు, 89 మంది ఫస్ట్ అండ్ సెకండ్ క్లాస్‌లలో ఉత్తీర్ణత సాధించారని, వీరిలో ఆస్తాగోల్ 84 శాతంతో, పి.ధార్మిక శ్రేష్ట 82, పలనాటి శ్రీదీప్తి 80, అల్లంశెట్టి లక్ష్మీ బాలాజి 79, కురువ శ్రీవాణి 79, కార్తికేశ 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.